"కవితా ....!"

సింహంలా గర్జిస్తున్న నారాయణరావుని నిర్లిప్తంగా చూసి ఒక అడుగు ముందుకు వేసింది.

"నిన్నే — విన్పించటంలా —!"

కళ్లల్లోంచి నిప్పులు వర్షించటమంటే — మొదటిసారిగా చూస్తున్నా కవిత చలించ లేదు.




"ఆఁ...!"

అహం దెబ్బతిన్నట్టు ఆపుకోలేని కోపంతో — మొదటిసారిగా చెయ్యి చేసుకున్నాడు నారాయణరావు.

కుంకుమపువ్వు అద్దినట్టు పొంగిపోయిన రెండు బుగ్గలూ చిదిమితే రక్తం చిమ్మేటట్లున్నాయి.

నిలువెత్తు మనిషి నారాయణరావు. వేటగాడి ముందు పావురంలా వొణికిపోయింది కవిత.

"చెప్పు... రాత్రంతా ఎక్కడ వున్నావ్!"

కర్కశంగా రెట్టిస్తున్న అతని కళ్ళవంక చూస్తూ నిర్ణయాన్ని కొనితెచ్చుకుంది.

ఆ కళ్ళలో తెగింపు వచ్చింది. సర్వమ్మూ కోల్పోయిన భావమూ వుంది.

"ఎక్కడనుంచి రావటం ?"

తను ఊహించలేని కవితలా—క్రొత్తగా— నలిగిన పువ్వులా గుండెల్లో సరికొత్త మంట రేపుతున్న కవిత మౌనం నారాయణరావు కళ్లలో అనుమానాగ్నిని రగిలించింది.

"సంధ్యని ఎక్కడికో ... వెళ్లమని చెప్పావు కదూ...అక్కడనుంచి... !" నిర్లిప్తంగా చెప్పింది కవిత.

నారాయణరావు కళ్లముందు వెయ్యి పిడుగులు పడ్డాయి !

గుండెల్లో అగ్నిపర్వతం ఒక్కసారిగా బ్రద్దలైంది.

"క—వి—తా...-నువ్వు...నువ్వు చెప్పింది నిజమా...?"...నోనో ... ఐకాన్ట్ బిలీవిట్ ...ఐకాన్ట్...ఐకాన్ట్...!"

మంటల్లో చిక్కుకున్న శలభంలా కంపించిపోతున్న నారాయణరావునే రెప్పవాల్చకుండా చూస్తోంది కవిత.

కవిత నిశ్చలత్వం నారాయణరావులో — అర్థంలేని ఆశను రేపింది.

'కవిత...అలాంటిది కాదు ... —ప్రాణం పోయినా..." ఇంక ఆలోచించలేక తను విన్న భయంకర నిజం—అబద్ధం కావాలన్న ఆశతో కావచ్చునన్న నమ్మకంతో కవితని దీనంగా చూశాడు.

కవిత నిలబడ్డ తీరు కొరకంచులా గుండెను కాల్చినట్లైంది. కన్నీటి పొరలోని దైన్యం—నారాయణరావు పేగు మెలిపెట్టినట్లైంది.

"బే...బీ!"

ఆవేదనతో ముందుకు రాబోయి ఆగి పోయాడు.

ఆ సంబోధనే యిష్టంలేనట్టు మొహం చిట్లించిన కవితని దెబ్బతిన్నట్టు చూశాడు.

"...నిన్నెలా పెంచాను...నీకు తెలుసు... నేను బ్రతికేదే నీ కోసమని ... నాకన్నా—నీకే ...బాగా తెలుసు...!"

నారాయణరావు కంఠం వణికింది.

చెయ్యి మండుతుంటే — బాధగా చూసు కున్నాడు.

"...ఇన్నేళ్ళలో...ఎప్పుడూ చెయ్యి చేసుకో లేదు నన్ను అసహ్యించుకున్నా సహిస్తాను ...కానీ బేబీ...నువ్వు చెప్పింది అబద్ధమని ఒక్కమాట చెప్పమ్మా !"

రెప్ప వాల్చకుండా చూస్తున్న కవిత చటుక్కున తల దించుకుంది.

నీరింకి పోయిన కళ్ళు తేమగా మెరిశాయి.

"అబద్ధమంటే...నువ్వు నమ్ముతావా ? నమ్మగలవా ?"

కవిత పెదాలపై కన్నీరు వింతగా మెరి సింది.

"తప్పకుండా బేబీ...!"

నమ్మకంగా అంటున్న నారాయణరావు వంక విచిత్రంగా చూసింది కవిత.

"ఐతే అందరు తండ్రులకి — కూతుళ్ల మీద అంత నమ్మకం...ఆ నమ్మకమే అబద్ధ మైనప్పుడు..."

"బేబీ...!" అర్థం కానట్టు చూశాడు నారాయణరావు.

"నువ్వే ఇంత బాధపడుతున్నావే సంధ్య విషయంలోనే ఇలా జరిగివుంటే మాస్టారు ఆత్మహత్య చేసుకుని వుండేవారు కదూ !"

నువ్వే ఇంత బాధపడుతున్నావ్ ...— నువ్వే ఇంత—!"

కవిత నొక్కిపలుకుతున్న ఆ వాక్యం — నారాయణరావు గుండెని పట్కారుతో నొక్కేసి నట్లయింది.

గొంతు తడారిపోయినట్టు నిలబడ్డ అతని వంక జుగుప్సతో చూసింది కవిత.

"సారీ...డాడీ అనాలంటే నోరు రావటం లేదు. ఏ కూతురికీ తండ్రి దగ్గర ఈ విధంగా నిలబడే దౌర్భాగ్యస్థితి వచ్చివుండదు. ఇది నాతోనే అంతం కావాలి!"

నారాయణరావు మొహం తెల్లగా పాలి పోయింది. తనని మించి కన్పిస్తున్నట్టున్న కవిత మసగ్గా కన్పిస్తుంది. తల్లిలేని కవితను తనే అయి పెంచాడు. తన రక్తాన్ని పంచుకున్నందుకు మమతలను పంచి అపురూపంగా పెంచుతున్నాడు. కవిత తల్లిని ఏనాడూ సుఖపెట్టలేకపోయినా సుఖాన్నివెతుక్కుంటూ పోయిన ఆవిడ అవశేషాలను కృష్ణాపాలు చేస్తుంటే మొదటిసారిగా తనెరుగని మమతా మానవత్వం గుండెల్లో తలుక్కుమంది.

లంకంత ఇంట్లో తల్లిలేని నెత్తురు గుడ్డు ఆయా చేతుల్లో హృదయ విదారకంగా ఏడుస్తుంటే ఆతృతగా అందుకుని ఆవేదనతో గుండెలకి అదుముకున్నాడు. కవిత తన ప్రాణంగా పెంచుకున్నాడు.

భార్య పోయిన బాధ బాధగా కొన్నాళ్ళు గుర్తుకు వచ్చేది. ఐనా తాను కోరుకునే జీవితానికి ఏ విధమయిన అవరోధాలూ లేనందుకు తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు. తనెరిగిన సమాజంలో తను నిర్వహించే బాధ్యతలకి ఎప్పుడూ అడ్డంకి అయే పెళ్లి అనవసరమన్న నిర్ధారణకి వచ్చాడు.

సమాజం తనకోసం తయారు చేసుకున్న మనిషి తను. తన కోసం సమాజంతోనే మలచబడ్డ వ్యక్తిత్వం తనది. అందరి అనస

## ఎలుక బోను - మాయ



## ధర్మ పథం

బులుసు వేంకటరమణయ్య

ప్రపంచంలోని ఆహార పదార్థాలలో చాలా వరకూ మనకు దక్కకుండా ఎలుకలు తినివేస్తున్న సంగతి అందరికీ తెలుసు.

ఈ మూషికాలవల్ల సామాన్యులకు కలిగే నష్టంకంటె వ్యవసాయదారుడికి కలిగే నష్టం మరీ ఎక్కువ. ఎంతో శ్రమపడి పండించిన పంటలు గాదెలకెక్కినా వాటిని రక్షించుకోవడం అసాధ్యం. ఎలుక ఒక్కటి గాదెలో దూరిందంటే అచిరకాలంలో ఎన్నో ఎలకలు అందులో ప్రవేశించి దానిని ఖాళీ చేసి వేస్తాయి. అందుకనే వ్యవసాయదార్లు గాదెల దగ్గర ఎలుకబోనులను ఉంచుతారు. అందులో ఎంతో రుచిగల కమ్మని భక్ష్యాలను ఉంచుతారు. ధాన్యపు కొట్టు దగ్గరకు వచ్చిన మూషికం ముక్కుకు దాని వాసనకంటె ఈ భక్ష్యాల వాసన ఎక్కువ కమ్మగా తగులుతుంది. వెంటనే అది దానికోసం బోనులో చిక్కుకుంటుంది. తర్వాత దానికి చావు తప్పదు. బోనులో రుచికరాలయిన పదార్థాలు లేకపోతే ఎలుక ఆ వైపునకే పోదు. ధాన్యం కొట్టు మీదనే పడుతుంది.

ఇది అందరికీ అనుభవంలో ఉన్నదే !

మానవుల జీవితానికీ, దీనికీ ఎంతో దగ్గరి పోలిక ఉన్నది.

లౌకికమైన ఆనందంకంటె పరమాత్మలో ఐక్యాన్ని పొందునప్పటి ఆనందం లోకోత్తరమైనది. లౌకికానందం క్షణికం. కాని ముక్తినికి కలిగే ఆనందం శాశ్వతమైనది. ఆ ఆనందాన్ని-శాశ్వతానందాన్ని పొందవలెననే అభిలాష అందరికీ ఉండడం సహజం. అందుకోసం మానవుడు ఎన్నో శ్రమలుపడి ఆ పరమమైన ఆనందాన్ని పొందడానికి సిద్ధంగా ఉంటాడు. అయితేనేమి ? మాయ అనే ఎలుకలబోను దాని సమీపంలోనే ఉంటుంది. ఆ మాయ మనస్సును సులభంగా మార్చివేసి, క్షణికాలయిన లౌకికసుఖాలపైకి అది గంతులు వేసే స్థితికి తీసుకువస్తుంది. వాటికి ఆశపడిన వ్యక్తి ఆ బోనులో చిక్కుకుని మరి పయికి రాలేక అందులోనే చివికి జీర్ణమయి నశించిపోతాడు.

ఎలుకకు ఆహారధాన్యాలు దొరకనట్లే మనిషికి పరమానంద సుఖం లభించకుండా పోతుంది. అందువల్ల మాయ అనే బోనును చూచి, అందులో ఉన్న లౌకిక సుఖాలపయి దృష్టిని పోనీయకూడదు.

ఆత్మతత్త్వాన్ని తెలుసుకున్నవాళ్ళు ఆ మాయకు లొంగకుండా దూరంగా ఉండేటందుకే ప్రయత్నిస్తారు.

# కొనుక్కోలేనిది

రాలనూ డబ్బులుగా మార్చుకుని — అవసరమైన చోటల్లా చిల్లపెంకులుగా వెదజల్లి కేవలం డబ్బుతోనే మనుష్యుల్ని కొనుక్కున్నాడు. మధువుతో పదవుల రహస్యాలను చేజిక్కించుకున్నాడు, స్త్రీల సహకారంతో ఎందరితోనో... ఆంతరంగిక పరిచయాలను పెంచుకున్నాడు.

చివరికి పెద్దమనుష్యుల — ఆయువు పట్లను — అరచేతిలో బిగించుకున్నాడు.

ఎప్పటిలాగే ఇప్పుడూ — నారాయణరావు పెద్దమనిషి. ఎప్పుడూ లక్షలమీదే నడుస్తాడు. ఇంపాలా తప్ప మరొకటి ఎక్కడు. సవేరాలో తప్ప మరెక్కడా దిగడు. ఆంధ్రలో ఎవరికి ఏ అవసరం వచ్చినా —నారాయణరావు ఇంట్లో ఫోను అదేపనిగా మ్రోగుతుంది. ఆపద్బాంధవుడిలా వాళ్ళ అవసరాలకు ఆదుకుంటాడు. నిముషాలమీద పన్లు జరిగిపోతాయి. పరువుగల వాళ్లందరి ఉచ్చులూ నారాయణరావు చేతులో సరిక్రొత్త ముళ్లలో బిగిసిపోతాయి.

ఈ విధి నిర్వహణలో — ఎన్నో కోళ్ల తలలు ఎగిరిపోతుంటాయి. రకరకాల విస్కీ సీసాల మూతలు—విచిత్రంగా గాలిలో నాట్యం చేస్తుంటాయి. అటువంటి సమయంలో వారికి మత్తుతోకూడిన మరో వెచ్చని వేడి తప్పనిసరిగా కావాల్సివస్తుంది. నారాయణరావు తట్టుకుంటే — అన్ని ఏర్పాట్లు క్షణాలమీద జరిగిపోతాయి.

ఎటువంటి వాడినైనా — తన గుప్పెట్లో ఇరికించుకోగల నేర్పుంది నారాయణరావుకి.

ఎంతటి పనైనా— ని షాల గాద చెయ్యగల హోదాని డబ్బు కొనిచ్చింది.

డబ్బుతో కొనుక్కున్నాడు.

అంతా వ్యాపారం. జీవితం వ్యాపారం. బతకటం వ్యాపారం. బ్రతికించటం వ్యాపారం. స్నేహం వ్యాపారం. బంధాలూ— అనుబంధాలూ అన్నీ వ్యాపార సరళిలోనే జరిగిపోతాయి.

స్నేహానికి నిర్వచనం నారాయణరావు దృష్టిలో నిండు సారాసీసా. అవసరం కలిగే దాకా కార్క్ కదలదు. కార్క్ కదిలిందంటే అవసరం సారాను త్రాగేస్తుంది. ఆ తరువాత సీసాను చూసే పం వుండదు.

ఐనా—నారాయణరావుజీవితం నిత్యకల్యాణం పచ్చతోరణంలా జరిగిపోతోంది. ఆయనతో పెద్దమనుష్యులకున్న సంబంధాలు అటువంటివి. ఆయన్ని పెద్దమనిషిని చేసినవారి అండదండలు— వొదులుకునే అమాయకుడు కాడు నారాయణరావు.

కానీ—

మత్తును వదలి — జీవితాన్ని గురించి ఆలోచించే కొద్ది క్షణాలు కవితని మమతలతో గుండెల్లో దాచుకుని—అత్యంతానందం అందుకుంటాడు. తనకు మిగిలిన ఒకే ఒక బంధం కోసం — ఆరాటపడతాడు. ఏది చేసినా డబ్బు కోసమే, డబ్బుతో కవిత భవిష్యత్‌నీ ఊహాతీతంగా మలచాలని కలలుగంటాడు. అందుకే తనలోకానికి దూరంగా — తనూహించనంతటి పవిత్రంగా — కవితను పెంచే ఏర్పాట్లు జరిగాయి.

లక్షాధికారి నారాయణరావుగారి కూతురి కోసం లక్షలు గుప్పించాడు ఆమెను చక్కని శిక్షణలో తీర్చిదిద్దేందుకు తన పలుకుబడినంతా వినియోగించాడు. సుశిక్షణలో పెరిగిన కవితను గర్వంగా చూసుకునేవాడు. సాధ్యమైనంతవరకు కవిత శలవులు ఆమెతోనే గడిపేవాడు. ఎప్పుడో తన దగ్గరకు వచ్చినా అన్నివిధాలా ఎంతో జాగ్రత్తపడేవాడు.

ఇప్పుడు కవిత చదువు పూర్తిచేసుకొని వచ్చింది. ఇన్నాళ్ళూ తను పంచి యిచ్చిన అనురాగాన్నిపూర్తిగాఅందుకోటానికి వచ్చింది.

"బేబీ...!"

ఆవేదనలో రెండు చేతులూ జాపాడు నారాయణరావు.

మరొక రోజైతే పసిపిల్లలా తండ్రి గుండెల్లో వొదిగిపోయేదే...

తనకంటూ మిగిలిన డాడీ కౌగిట్లో కరిగిపోయేదే—

కానీ—

ఖరీదైన సెంటు వాసన ఫాసుగాలికి ఘాటుగా తగులుతుంటే జాపిన ఆ రెండు చేతులిమధ్యా నలిగిపోయిన ఎన్నో హృదయాల ఆర్తనాదాలు హృదయవిదారకంగా విన్పిస్తున్నట్టుంటే—

జుగుప్సతో ముచ్చెమటలు పోశాయి.

ఏవగింపుతో ఛీత్కారం చేసింది.

సరికొత్తగా—

కాటేసే కాలనాగులా నిలువెత్తున బుస కొడుతున్నట్టు కన్పించాడు నారాయణరావు.

పగబట్టిన సమాజానికి ప్రతినిధిలా—


పరువంలోని పడతులపాలిటి శాపంలా— భయంకర పాపంలా కన్పిస్తున్నాడు కవిత కళ్లకి.

కవితలో మార్పులు విచిత్రంగా కన్పిస్తుంటే నారాయణరావు గుండెని అడకత్తెరలో నొక్కేస్తున్నట్టన్పించింది.

'అంతా అయిపోయింది...తెలియకూడదని తను పడిన జాగ్రత్త కవిత భవిష్యత్ కోసం తను అనుభవించిన ఆవేదన నిష్ప్రయోజనమైపోయింది. తెలిస్తే తెలిసింది పోనీ...కానీ... ఇలా జరగటానికి వీల్లేదు...తన కవితను ఒక ఇంటిదాన్ని చేస్తేకానీ తనకి మనశ్శాంతి వుండదు. ...అసలుండదు.

"బేబీ...!" దగ్గరౌతున్న సెంటు వాసనని ఏవగింపుతో చూసింది.

"నేను..., కవితను—!"



కఠినంగా అంటున్న కవితను తెల్లబోయి చూసాడు.

నిప్పును పట్టుకున్నట్లు కవిత చేతిని వదిలివేశాడు.

"...అమాయకంగా నా సహాయం కోరిన ...నా ఫ్రెండ్స్ ఎంతో మందిని నీ దగ్గరకు పంపించాను...!"

కవిత కోపంతో బాధతో విపరీతంగా వొణికిపోయింది.

"వాళ్లందరికీ ఉద్యోగాలు ఇప్పించాను..!"

బింకంగా అంటున్న నారాయణరావు వంక అసహ్యంగా చూసింది.

"వాళ్లు పవిత్రంగా బ్రతికే మార్గం కోసం నిన్ను యాచించారు ... బ్రతకటానికి నీ దగ్గరకు వచ్చారు!"

"వాళ్లు బాగానే బ్రతుకుతున్నారు!"

నారాయణరావు మాట పూర్తవకుండానే బుస్సుమంది.

"లేదు ... చాలామంది జీవచ్ఛవాలుగా బ్రతుకుతున్నారు. కొంతమంది నీ దయవల్ల తన వాళ్లనే శాశ్వతంగా దూరం చేసుకున్నారు. మరికొంతమంది తన వాళ్లకోసం గత్యంతరంలేక నువ్వు పన్నిన వలలో చిక్కుకుని నికృష్టంగా బ్రతుకుతున్నారు. వాళ్లెవరూ ఇంతవరకూ నా మొహం చూడలేదు. నేను చూడాలని వెడితే ఒక బ్రోకర్ని చూసినట్టు అసహ్యించుకున్నారు. ఒక నీచురాల్ని చూడటానికి ఇష్టంలేనట్టు మొహంమీదే తలుపులు వేసుకున్నారు !"

ఆవేశంతో వొణుకుతున్న కవితని చూసే ధైర్యంలేని నారాయణరావు తల దించుకున్నాడు.

"బేబీ...వాళ్లు...వాళ్లు...ఆడపిల్లలు — ఏ అండా లేని వాళ్లు సమాజంలో బ్రతకాలంటే...!"

"సమాజం ... సమాజమంటే — వేరే వుందా ...? అడుగడుగునా నీలాంటివాళ్లే వున్న ఈ సమాజంలో అమాయకులైన ఆడపిల్లలకి రక్షణలేదని — ఆలశ్యంగా తెల్సుకున్నాను... ఒక ఆడపిల్లకు కన్నతండ్రివి... చేతనైనంతవరకూ రక్షణ ఇవ్వవల్సినవాడివి... వాళ్ళ ఉసురు నాకు తగలదని ఎందుకనుకున్నావ్...? అన్నీ నన్ను శాపాల్లా వెంటాడతాయని ఎందుకూహించలేక పోయావ్ ?"

నారాయణరావు తలమీద మంచు పర్వతం బద్దలైంది. జరగకూడనిది జరిగినట్లు కంపించి పోయాడు.

"ఎన్నో ఏళ్ల తరువాత ... ఎంతోకాలం నీ దగ్గర గడుపుదామని ఎంతో ఆశతో వచ్చాను... అందరూ టూర్‌కి వెడుతున్నా... ఆ పదిహేనురోజులూ — నీ దగ్గరే వుండాలని నీకు సర్‌ప్రైజ్ విజిట్ ఇవ్వాలనీ ... అనుకోకుండా నన్ను చూసిన... నీ భావాలను వూహించుకుంటూ కొండంత ఆశతో వచ్చాను...

నువ్వు లేవు... అడ్రస్‌లేదు. పదిరోజుల దాకా రావని తెలిసింది... ఈ పది రోజులలోనే నాకన్నీ తెలిశాయి నాకన్నీ తెలిశాయి..."

పసిపిల్లలా ఏడుస్తున్న కవితని వోదార్చే అర్హతను పోగొట్టుకున్న నారాయణరావు రెండు చేతులమధ్యా తలను ఆన్చి... శిలలా కూర్చుండిపోయాడు.

నిండా మునిగిన భావంతో—చలించకుండా కూర్చున్న నారాయణరావుని ఒక మృగాన్ని చూసినట్టు చూసింది.

"... ఎటువంటి డబ్బుతో — నన్ను చదివించావో ఏ పాపిష్టి సంపాదనతో — నన్ను పెద్దదాన్ని చేశావో... ఎందరి ఆర్తనాదాలమధ్య నన్ను పచ్చగా చూడాలని కలలుగంటున్నావో... గుర్తుకువచ్చి గుండె పగిలేలా ఏడ్చాను...నాకంటూ మిగిలిన నిన్ను... నిన్ను చూడాలంటేనే...అసహ్యం... కాదు కంపరం. కాదు... కాదు...!"

కసిగా... తన అసహ్యానికి నిర్వచనంలేనట్టు మాటలు వెతుక్కుంటూన్న కవితలో... తన గుండెల్లో ఆడుకున్న చిన్నారి తల్లి..., తన బ్రతుక్కే అర్థాన్నిచ్చే చిన్నారి కవిత... పదే పదే కన్పిస్తుంటే — నారాయణరావు కళ్లు ఆవేదనతో నిండుతున్నాయి.

"అవినీతితో నువ్వు సమకూర్చుకున్న ఈ వస్తువుల్ని నావని అనుకోటానికే అసహ్యం వేసింది. అన్యాయార్జితమైన ఈ పడుపు కూటిని...!"


"బేబీ...!"

నారాయణరావువంక నిర్వేదంతో చూసింది.

"...నన్నెందుకు పెంచావ్? ఇంతదాన్ని ఎందుకు చేశావ్...? కళ్లు తెరవని పసిగుడ్డుని—అనాథాశ్రమంలో చేర్పించినా ఇంత కన్నా శాంతిగా పవిత్రంగా బ్రతికేదాన్ని.— అప్పుడే నన్ను చంపి అడ్డు తొలగించుకున్నా ఈ రోజు ఇటువంటి పరిస్థితి వచ్చి వుండేదే కాదు...!"

"బేబీ...నేనువున్నా... నువ్వు అనాథగా బ్రతకాలని కోరుకోవటం...నా దురదృష్టం నేను లేని టైములో...నువ్వేం చూశావో... ఏం తెల్సుకున్నావో...

## యువతరం



షేక్ జాఫర్ మొహిద్దీన్‌కి నాటకాలు చూడటమే గాక అందులో వేషాలు వేయడం, సోషల్ సర్వీసు చేయటం హాబీలని చెప్పాడు. జానపద పౌరాణిక చిత్రాలను కూడా ఎక్కువగా చూసే యీ శాతవాహన కళాశాల విజయవాడ విద్యార్థి యిటీవల తమ కాలేజీలో దెబ్బతిన్న క్రమశిక్షణ త్వరలో మామూలు దశకు రావాలన్న ఆవేదన వ్యక్తం చేశాడు.

"సినిమా తారల" ని చూడాలంటే సరదా. ఆ మధ్య వాళ్ల కాలేజీ విద్యార్థులు టికెట్ చెకింగ్ అనే స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో రైల్వేస్టేషన్‌లో వుండగా కృష్ణ, విజయనిర్మల, జయప్రదలని చూశాడు. ఇంట్లో సోదరులతోను, ఫ్రెండ్సుతోను పేకాడుతాడట. "క్రీడలకు నాకూ ఆమడ దూరం. నాకు తెలిసిన నాకు వచ్చిన ఆటలను హైస్కూలులోనే మరిచిపోయాను" అన్నాడు. మంత్రులను చూడాలన్న ఉబలాటం వుంది. "నాకు త్రాగాలనిపించలేదింకా, దానికి కారణాలు వున్నా భయమేమో !" నంటున్నాడు యీ విద్యార్థి. రూపాయికి చిల్లర దొరక్కపోతే సిగరెట్ కొని చిల్లర సంపాదిస్తాడు. బాగా చదువుకుని పైకి వెళ్లాలనే, అట్లా యింటి పరిస్థితులు అవకాశం యివ్వకపోతే ఏదైనా ఉద్యోగంచేసి కుటుంబాన్ని ఆదుకోవాలని మొహిద్దీన్ వుద్దేశం. శ్రీమతి ఇందిరాగాంధీ ఒక జీనియస్ అని యిటీవలే వోటు హక్కు సంపాదించిన యీ బి.ఏ. విద్యార్థి నమ్మకం.

# కొనుక్కోలేనిది

జరిగిందీ...చూసిందీ... మర్చిపోతల్లీ ... మిగిలిందల్లా నాకు నువ్వు...నీకు నేనూ... నువ్వుండగలిగినా...నువ్వు లేకుండా నేనుండ లేను...ఇంతకన్నా నేను చెప్పలేను...!''

నారాయణరావు కళ్లు వర్షిస్తుంటే విచిత్రంగా చూసింది కవిత.

''ఎంత తేలిగ్గా చెప్పావు...! అంతా మర్చిపోనా...మర్చిపోయి నీ కూతురుగానే– ఇక్కడ వుండనా...వుండి...నీ చేతులమీదుగా పెళ్లి చేసుకుని... పవిత్రమైన గృహిణిగా వెళ్లిపోనా...?''

నిర్వేదంగా నవ్వుతున్న కవితని మతి లేనట్టు చూశాడు నారాయణరావు.

''అప్పుడు నీలో మార్పు వస్తుందా...? నా బాధ్యతను వదిలించుకున్న–నీ చేతిలో... ఎంతమంది పతితలుగా మారబోతారు...? ఎంతమంది పవిత్ర శీలాన్ని బలివ్వబోతారు..? ఎంతమంది కన్నీటితో నాకు కానుకలు పంపిస్తావు...? ఎంతమంది శాపనార్థాలలో నాకు సమాధులు కడతావు...?''

నిర్జీవంతో నిలచిపోయిన నారాయణరావుని తెగింపుతో చూసింది.

''అందుకే...నువ్వు వెళ్లమన్న సంధ్య– ఏడుస్తూ నా దగ్గరకు వస్తే... వెళ్లనవసరం లేదని నేనే తనని ఇంటికి పంపించాను...''

''బేబీ...!''

రక్తప్రసారం ఒక్కసారి ఆగినట్లైంది.

''అవును. శీలం విలువ నీకు తెలియక పోవచ్చు. తెల్సినా మాస్టారంత బాధపడతా రని నీ వూహించలేదు. నేనుండీ సంధ్యని ఒక కిరాతకుడికి నీ స్వలాభం కోసం అర్పించే దౌర్భాగ్యురాలిని కాను. మాస్టారికి డబ్బు లేక పోవచ్చు...అతి సామాన్యుడే కావచ్చు ... మీ దృష్టిలో పరిస్థితులవల్ల పిల్లలమీద ఆధార పడివున్నా ... శీలం – ఆత్మాభిమానం వాళ్ల కెప్పుడూ...ఏ లోటూ చెయ్యదు.

సంధ్యని అ కంట్రాక్టరికి లొంగిపొమ్మ న్నావు ... లేదంటే ఉద్యోగం తీసేస్తానని బెదిరించావు...ఎంత కిరాతకుడివి నువ్వు ... సంధ్యలో నేను కనిపించలేదా ? నన్ను కన్న తండ్రిలా చూసిన మాస్టారు గుర్తుకు రాలేదా...?

తరువాత సంధ్యేమైపోతుందనుకున్నావ్? ఆమెమీద ఆధారపడి బ్రతుక్కుతున్న కుటుంబం ఏమైపోతుంది ?

నీలాగే తన కూతురి భవిష్యత్ మీద ఆశలు పెంచుకున్న మాస్టారు ఏమైపోతారు?

ఏమీ అవకూడదు. పవిత్రత పదికాలాలు బ్రతకాలి. మనిషిలో మంచితనం చావ కూడదు. చనిపోయిన మంచిని తిరిగి బ్రతికించాలి,

అందుకే ...అందుకనే నువ్వు చేసిన పాపాలకు శిక్షగా...ప్రాయశ్చిత్తంగా...ఆ కంట్రాక్టర్ దగ్గరకి నేను...నేనే వెళ్లాను...!''

''అమ్మా... బేబీ–!'' ఏది వినకూడదనుకుంటున్నానో...అదే నిజమై...భయంకరంగా ...వికటాట్టహాసం చేస్తుంటే...

దాదాపు పిచ్చివాడైపోయాడు.

''ఏమిటి ??? నువ్వుకూడా– బాధపడుతున్నావా ? ఈ చేతుల మీదుగా ఎంతో మంది శీలాలను నాశనం చేసిన నువ్వు – నాశనమైపోయిన నీ కూతురు శీలం కోసం బాధపడుతున్నావా ?''

తను చేసిన పాపం తన కూతురు రూపంలో తనని ప్రశ్నిస్తోంది.

తన దారుణానికి బలైపోయిన ఎంతో మంది అమాయకల అర్తనాదాలు – కవిత గొంతులో పోటీలు పడుతున్నాయి...

తన రాక్షసత్వం...తననేం చేసినా ఫరవా లేదు...అదే శాపమై అభం శుభం తెలియని తన కవితని... తన తల్లిని...'' తండ్రివంకే నిశితంగా చూస్తున్నకవితనిర్లిప్తంగానవ్వింది.

''నువ్వు బాధపడుతున్నా ... నాకెంతో సంతోషంగా వుంది. ఎందుకో తెలుసా ... నాకోసం నువ్వు పడుతున్న బాధ నా భవిష్యత్‌కోసం నువ్వు అనుభవిస్తున్న నరక యాతన. నీకోసం బలైపోయిన వాళ్లపరంగా ఆలోచించైనా నీలో మార్పు వస్తుందేమో నన్న ఆశతో ఇకముందైనా ఎటువంటి ఘోరాలు జరగవన్న తృప్తితో నాకు నా కెంతో సంతోషంగా వుంది...''

పిచ్చిదానిలా నవ్వుతున్న కవిత కన్నీళ్ళు... నారాయణరావు గుండెల్లో మండే దావానలంపై ఆజ్యంలా కురుస్తున్నాయి.

''తల్లీ...!''

కవితను సమీపించబోయి – అర్హత పోగొట్టుకున్నట్టు ఆగిపోయాడు.

(32వ పేజీ చూడండి)

40 సం॥ అనుభవం
వరి బీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు
రె అండ్ కో రిజిస్టర్డు ఆసుపత్రి
గౌలిగూడ నయ బస్ డిపో ఎదుట,
బాలాజీలాడ్జింగ్ ప్రక్కన, హైద్రాబాద్-12.
ఆఫీస్‌ఫోన్:42870, ఇంటిఫోన్:38544

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడనెసా
విరేపనముతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

అజీర్ణం
వల్ల మీరు
భయపడుచున్నారా?
హ్యూలెట్స్
మిక్స్చర్
తీసుకొని -
తిరిగి తినడం
ప్రారంభించండి


సి.జె హ్యూలెట్ & సన్
(ఇండియా) ప్రైవేట్
లిమిటెడ్
మద్రాసు 600 002,
కలకత్తా 700 001
SA/CH/1191

**దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!**



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్ల నష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మ వ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి

**డా॥ దేవర, షాక 551, మార్వాడి గుడి వద్ద, తెనాలి.**




**మీకు సంతానం లేదా ?**



ఆపరేషన్, ఇతర వైద్య వికల్పాలచే నిరాశ చెందిన సోదరీమణు లనేకులు మా సలహాలచే సంతాన సంతులంబు యిచ్చిన యోగ్యతా పత్రములు గలవు. స్త్రీ పురుష సంధ్యాదోష విభాగల నిపుణులు.

ఉచిత వివరములకు:

**శ్రీ నాగార్జున మూలిక కుటీరం**

రైల్వేస్టేషన్ వద్ద, శివాలయం వీధి, తెనాలి - 2.

# కొనుక్కో లేనిది

(18వ పేజీ తరువాయి)

"... అందుకని... అందుకని...నువ్వు!" మాటలు రానట్టు కన్నీటితో తడబడుతున్న తండ్రిని చూసి సిగ్గుపడలేదు కవిత.

"ఎంతో మందికోసం ... నేను బలై పోయినా నాకు బాధగా లేదు నీకోసం నీ బేబీ కోసం నువ్వు మనసు మార్చుకుంటే నేను చేసిన తప్పు... తప్పుకాదన్న ఆత్మతృప్తి నాకు మిగులుతుంది... ఇకముందు ప్రతి అమ్మాయిలోనూ నీ కవిత కన్పించి తీరుతుందన్న నమ్మకం నాకీ తెగింపునిచ్చింది.

నేను లేకపోయినా నువ్వు మిగులుతావు... నీలో మిగిలిన నేను ఎందరిలోనో నిలిచి నీ కళ్ళముందే ప్రతిక్షణం నిలుస్తాను.

ఈ తృప్తి చాలు... నాకీ తృప్తి చాలు."

రెండు చేతులతో మొహాన్ని కప్పుకొని ఏడుస్తున్న కవిత మోకాళ్ళమీద తల ఆన్చి భోరున ఏడ్చాడు నారాయణరావు.

గుండె పగిలేలా నిష్కృతి లేనట్టు ... కుళ్ళి కుళ్ళి ఏడుస్తున్న తండ్రివంకే నిర్లిప్తంగా చూస్తున్న కవితకళ్ళు — అడ్డూ ఆపు లేకుండా వర్షిస్తూనే వున్నాయి.

ఎంతోసేపటికి తలపైకెత్తిన నారాయణరావు కళ్ళలో సరిక్రొత్త భావం దైన్యంగా పవిత్రంగా... క్రొత్తగా... వింతగా కన్పించింది.

కవిత చిన్నారి చేతుల్ని అపురూపంగా కళ్ళ కద్దుకున్నాడు.

దేన్నీ వారించ లేనట్టు కూర్చుంది కవిత.

అతి ప్రయత్నంమీద. బాధతో...నారాయణరావు పెదాలు వణికాయి.

"...బేబీ...నువ్వు పతనమవలేదమ్మా... నిజానికి పతనమైంది నేను...నేను తల్లీ... ఇంకెప్పుడూ...నీమాట కాదనను...నీకోసం.. నీకోసమే...బ్రతుకుతాను...అబద్ధంకాదు... నీతోడు...నీతోడు..."

నారాయణరావు కన్నీళ్ళు పశ్చాత్తాపంతో.. కవిత మోకాళ్ళకు వేడిగా తగులుతున్నాయి.

శోకమూర్తిలా కూర్చున్న కవితను చూసి చలించిపోయాడు. పసిపాపలా కవిత పొదివి పట్టుకున్న నారాయణరావులో అట్టడుగున దాక్కున్న వాత్సల్యం...ఒక్కసారిగా పెల్లుబికింది...—

పెద్ద సీరియల్

**బాంధవ్యాలు**

త్వరలో

ఏదో నిశ్చయానికొచ్చినట్లు లేచి నిలబడ్డాడు.

ఆ కళ్ళలో ఏదో తృప్తి మెరుస్తోంది.

ఎంతో నమ్మకం కన్పిస్తోంది.

"బేబీ...అతను-అతను...—ఆ కంట్రాక్టర్...పరాయివాడు కాడు...నీకు...నీకు... తగనివాడూ కాడు...ఎంత డబ్బైనాసరే... అతన్ని వొప్పిస్తానమ్మా ... నువ్వు నాకు కావాలి బేబీ...నువ్వు నాకు కావాలి..."

అమూల్య వస్తువు చెయ్యి జారిపోతుందేమోనన్నంత ఆతృతగా...ఆందోళనతో వెడుతున్న తండ్రిని నిర్లిప్తంగా చూస్తూ వుండిపోయింది.

* * *

డాడీ,

నువ్వెంత పిచ్చివాడివి...డబ్బుతో మనిషిని కొనగలనని వెళ్ళావ్...అతని నుంచి ఎటువంటి సమాధానాన్ని తీసుకువస్తావో నాకు తెలుసు...అతనితో ఒక రాత్రి గడిపిన నేను... అతని దృష్టిలోనే కాదు...నా దృష్టిలోనూ పతితనే...

డబ్బుతో మనసును కట్టివేసి మనిషిని కొనగలిగినా... ఎన్ని లక్షలు వెచ్చించినా కొన లేనిదీ...తిరిగి రానిదీ...అది లేనిదే విలువ లేనిదీ...శీలం డాడీ...—

ఈ నిజం నువ్వు గుర్తించావు కదూ...

కదు డాడీ—!"

"బేబీ...!"

నిర్జీవంగా పడివున్న కవితమీద మొదలు నరికిన చెట్టులా కూలిపోయిన నారాయణరావుని లేపగలిగే శక్తిలేని కవిత శాశ్వతంగా నిద్రపోతోంది.

తను వ్రాసుకున్న ఉత్తరంలో...కవిత కన్నీళ్ళు ఆవేదనలో మెరిశాయి...